Business Law
Unit II : ప్రతిపాదన - స్వీకృతి - ప్రతిఫలం

# ప్రతిపాదన

కాంట్రాక్ట్ ఏర్పాటుకు ప్రథమ దశ ప్రతిపాదన. ప్రతిపాదన చేయు వ్యక్తిని ప్రతిపాదన కర్త అని మరియు ఏ వ్యక్తికైతే ప్రతిపాదన చేయబడిందో ఆ వ్యక్తిని ప్రతిపాదించబడిన వ్యక్తి అని పిలుస్తారు.

**ప్రతిపాదన - నిర్వచనం:**

ప్రతిపాదనని, సెక్షన్ 2(a) లో " ఒక వ్యక్తి వేరొక వ్యక్తితో ఒక పనిచేయుటకు లేదా మానుటకు తన ఉద్దేశాన్ని వ్యక్తపరుస్తూ, అలా చేయుటకు లేదా మానుటకు ఆ వ్యక్తి ఉద్దేశం తెలుసుకోవడం" గా తెలియ పరచడమైనది.

## ప్రతిపాదన రకములు:

1. భావప్రకటన ప్రతిపాదన : ప్రతిపాదనను మౌఖికంగా లేదా లిఖితపూర్వకంగా తెలియజేసినప్పుడు అది భావప్రకటన ప్రతిపాదన.
2. ప్రచ్ఛన్న ప్రతిపాదన: ఈ ప్రతిపాదన పార్టీల ప్రవర్తనపై లేదా పరిస్థితుల ద్వారా వ్యక్త మగును. ఉదాహరణకు ఆర్టీసీ బస్సు ఒక మార్గంలో నడిచినప్పుడు అధికారుల యొక్క ప్రతిపాదన ఏమనగా గమ్యస్థానమునకు ప్రయాణికులను నిర్ణీత రేటుకు తీసుకొని పోవుట. ఇది ప్రచ్ఛన్న ప్రతిపాదన.
3. ప్రత్యేక ప్రతిపాదన: ఒక వ్యక్తికి లేదా ఓకే తరగతికి చెందిన వ్యక్తులకు ప్రతిపాదన చేసినపుడు అది ప్రత్యేక ప్రతిపాదన అవుతుంది.
4. సాధారణ ప్రతిపాదన: ఒక ప్రతిపాదన అందరికీ వర్తించినప్పుడు అది సాధారణ ప్రతిపాదన అవుతుంది. ఆ ప్రతిపాదనను ఏ వ్యక్తి అయినా స్వీకరించవచ్చును. ఉదా: కార్లిల్ Vs. కార్బోలిక్ స్మోక్ బాల్ కంపెనీ.
5. క్రాస్ ప్రతిపాదన: అనగా ఇద్దరు వ్యక్తులు ఒకరికి తెలియకుండా మరొకరు సమాంతర ప్రతిపాదనలు చేసినపుడు దానిని క్రాస్ ప్రతిపాదన అంటారు.
6. ఎదురు ప్రతిపాదన: ప్రతిపాదనకు ఎదురు ప్రతిపాదన చేయడాన్నే కౌంటర్ ప్రతిపాదన అంటారు.

## ప్రతిపాదన న్యాయాత్మక నిబంధనలు:

ప్రతిపాదనకు సంబంధించిన న్యాయాత్మక నిబంధనలు దిగువ యీయబడినవి

1. ప్రతిపాదన న్యాయాత్మకమైన సంబంధం ఏర్పాటు చేయవలయును: సాంఘిక ప్రతిపాదన, సాంఘిక ఆహ్వానము ప్రతిపాదన కాదు. దానిని అంగీకరించినప్పటికీ న్యాయాత్మక సంబంధం ఏర్పాటు చేయదు
2. ప్రతిపాదన ఖచ్చితంగా, నిర్దిష్టంగా ఉండవలయును: ప్రతిపాదన నిబంధనలు ఖచ్చితంగా లేనప్పుడు కాంట్రాక్ట్ ఏర్పాటుకు కాదు. ఉదాహరణకు A, B తో మోటార్ కారును కొనుగోలు

చేస్తావా అని అడిగినాడు. A వద్ద మూడు మోటార్ కారులు కలవు. ఈ ప్రతిపాదన ఖచ్చితంగా లేదు .

3. ప్రతిపాదనకు ఆహ్వానం ప్రతిపాదన కాదు:

దుకాణం యజమాని ధరల వివరములతో సరుకులను తన దుకాణంలో అమర్చుట ప్రతిపాదన కాదు. ఇది ప్రతిపాదనకు ఆహ్వానం మాత్రమే. కొనుగోలు చేయు వ్యక్తి యజమాని వద్దకు వచ్చి కొనుగోలుకు సంబంధించిన ప్రతిపాదన చేయవలెను.

4. ఉద్దేశం వ్యక్తం చేయుట ప్రతిపాదన కాదు:

ఒక వ్యక్తి వేరొక వ్యక్తితో తాను ఒక పని చేయుటకు ఉద్దేశం వ్యక్తం చేయుట ప్రతిపాదన కాదు.

5. ప్రతిపాదన తెలియజేయవలెను:

ప్రతిపాదించబడిన వ్యక్తికి ప్రతిపాదనను తెలియ చేసిన తర్వాతనే ప్రతిపాదన పూర్తి అగును. ప్రతిపాదన తెలియక ఇచ్చిన స్వీకృతి, స్వీకృతి కాదు.

ఉదా: లాల్ మన్ Vs. గౌరీదత్త.

6. అంగీకారమును పొందే ఉద్దేశంతో ప్రతిపాదన చేయవలెను:

ప్రతిపాదన కర్త స్వీకృతి పొందే ఉద్దేశంతో ప్రతిపాదన చేయవలెను. అలా కాకుండా కేవలం ఉద్దేశము వ్యక్తం చేయుటకు గాను చేసినపుడు అది ప్రతిపాదన కాదు.

7. ప్రతిపాదనలో" జవాబు ఇవ్వకుంటే స్వీకృతి గా భావిస్తాను" అని షరతు ను చేర్చకూడదు: ప్రతిపాదన కర్త, ప్రతిపాదన చేయు సమయంలో నిర్ణీత తేదీ వరకు జవాబు రాకుంటే స్వీకృతి గా భావిస్తాను అని వ్రాసి నప్పుడు అది ప్రతిపాదన కాదు.

8. ధరను తెలియజేయుట ప్రతిపాదన కాదు:

ఒక వ్యక్తి ధరను తెలియజేయుట ప్రతిపాదనగా భావించరాదు.

**********************

# స్వీకృతి

నిర్వచనం:

ప్రతిపాదించబడిన వ్యక్తి తన అంగీకారంను తెలియజేయగానే కాంట్రాక్టు ఏర్పాటు పూర్తి అగును. సెక్షన్ 2 (b) ప్రకారం స్వీకృతి అనగా "ప్రతిపాదించబడిన వ్యక్తి తన సమ్మతిని ప్రతిపాదన కర్తకు తెలియజేయగానే, చేసిన ప్రతిపాదన స్వీకృతి ని పొందినది అని అర్థము."

స్వీకృతి రెండు రకములు అవి:

భావ ప్రకటన స్వీకృతి

ప్రచ్ఛన్న స్వీకృతి

భావ ప్రకటన స్వీకృతి: ప్రతిపాదించబడిన వ్యక్తి తన అంగీకారమును మౌఖికంగా లేదా లిఖిత పూర్వకముగా తెలియ చేసినప్పుడు, దానిని భావప్రకటన స్వీకృతి అంటారు.

స్వీకృతి - న్యాయత్మక నిబంధనలు

1. స్వీకృతి పూర్తిగా, బేషరతుగా ఉండవలెను: సెక్షన్ 7(1) ప్రకారం ఇది పూర్తిగా, బేషరతుగా ఉండవలెను. ఒకవేళ పార్టీల మధ్య అవగాహన లోపిస్తే, కాంట్రాక్టు ఏర్పాటు కాదు.

**2.**స్వీకృతి ప్రతిపాదన కర్తకు తెలియజేయవలెను**:** మానసిక అంగీకారం స్వీకృతి కాదు. కాంట్రాక్టు ఏర్పాటుకు గాను స్వీకృతి ని ప్రతిపాదన కర్తకు తెలియజేయాలి.

**3.** ప్రతిపాదన కర్త తెలియజేయ విధంగా లేదా సరైన పద్ధతిలో**,** స్వీకృతి తెలియజేయవలెను**:**దీనికి సంబంధించిన నిబంధనలు దిగువయీయబడినవి. a)ప్రతిపాదన కర్త సూచించిన విధంగా స్వీకృతిని తెలియజేయవలెను. అలా తెలియచేయకుంటే అది చెల్లు స్వీకృతి కాదు.

b)ఒకవేళ తెలియజేయకుంటే సముచితమైన లేదా సరైన పద్ధతిలో వ్యక్తపరచాలి.

c)పద్ధతిని తెలియ చేసినప్పటికీ ప్రతిపాదించబడిన వ్యక్తి వేరొక విధంగా తెలియజేస్తే, ప్రతిపాదన కర్త తన నిరాకరణ అతనికి తెలియజేయవలెను లేదా అడిగిన విధంగా తెలియజేయమని కోరవచ్చు. ఎటువంటి జవాబు రాకుంటే స్వీకృతినీ అంగీకరించనట్లుగా భావించవలెను.

**4.** స్వీకృతి ని గడువు తేదీలోగా తెలియజేయవలెను: గడువు తేదీ ని సూచించినప్పుడు ఆ తేదీలోగా, సరైన సమయంలో స్వీకృతి తెలియజేయవలెను.

**5**.స్వీకృతి ప్రతిపాదనకు ముందుగా ఉండరాదు: ప్రతిపాదనకు ముందు ఉంటే అది సరైన స్వీకృతి కాదు. కాంట్రాక్టు ఏర్పాటు కాదు.

**6.** స్వీకర్తకు ఉద్దేశం ఉండాలి**:** వాగ్దానం యొక్క నిబంధనలను పూర్తి చేయుటకు గాను స్వీకర్తకు ఉద్దేశం ఉండవలెను. లేనట్లయితే అది సరైన స్వీకృతి కాదు**.**

7**.** ప్రతిపాదన ఉపసంహరణకు ముందు స్వీకృతి**:** ప్రతిపాదనను ఉపసంహరించక ముందు స్వీకృతి తెలియజేయవలెను.

8. మౌనం స్వీకృతి కాదు: ప్రతిపాదించబడిన వ్యక్తి యొక్క మౌనం స్వీకృతిగా భావించుటకు అవకాశం లేదు

9. భవిష్యత్తు అంగీకారం స్వీకృతి కాదు**:** భవిష్యత్తులో అంగీకరించుటకు ప్రస్తుతం ఒప్పందం ఏర్పాటు చేసుకుంటే అది కాంట్రాక్ట్ కాదు.

## ప్రతిపాదన మరియు స్వీకృతి ని ఉపసంహరించుట - నిబంధనలు( సెక్షన్ 5 ) :

### 1. ప్రతిపాదనను ఉపసంహరించుట -సమయం - నిబంధనలు:

ప్రతిపాదనను ప్రతిపాదించబడిన వ్యక్తి స్వీకృతి తెలియ చేయకముందే ఉపసంహరించుకోవచ్చు.

ప్రతిపాదన ఈ క్రింది సందర్భాలలో రద్దు అగును:

a. ప్రతిపాదన కర్త ప్రతిపాదించబడిన వ్యక్తి స్వీకృతి సంబంధించిన ఉత్తరమును పోస్ట్ చేయక ముందు నోటీసు ఇచ్చి ఉపసంహరించి నప్పుడు ప్రతిపాదన రద్దు అగును.
b. ప్రతిపాదనను గడువు తేదీకి ముందుగా స్వీకరించకుంటే రద్దు అగును.
c. ప్రతిపాదించబడిన వ్యక్తి కొన్ని షరతులను పూర్తి చేయనప్పుడు రద్దు అగును.
d. ప్రతిపాదన కర్త మతిని కోల్పోయినప్పుడు లేదా చనిపోయినప్పుడు ప్రతిపాదన రద్దు అగును.
e. ప్రతిపాదించబడిన వ్యక్తి కౌంటర్ ప్రతిపాదన చేసినప్పుడు రద్దు అగును.
f. ప్రతిపాదన కర్త తెలిపిన విధంగా స్వీకృతి ని తెలియజేయకపోతే ప్రతిపాదన రద్దు అగును.

g. ప్రతిపాదించబడిన వ్యక్తి నిరాకరించినపుడు ప్రతిపాదన రద్దు అగును.

## 2. స్వీకృతి ని ఉపసంహరించు ట - సమయం- నిబంధనలు:

స్వీకృతి కి సంబంధించిన ఉత్తరం లేదా స్వీకృతి విషయం ప్రతిపాదన కర్తకు చేరకముందు ప్రతిపాదించబడిన వ్యక్తి తన స్వీకృతిని ఉపసంహరించుకోవచ్చు.

************************

# ప్రతిఫలం

కాంట్రాక్టుకు ఆవశ్యకాలు అతి ముఖ్యమైనది ప్రతిఫలం. కొన్ని మినహాయింపులతో ప్రతిఫలం లేని ఒప్పందాలు చల్లని ఒప్పందాలు అవుతాయి. ప్రతిఫలం సాంకేతికంగా 'క్విడ్ ప్రో కో ' అని పిలుస్తారు. అనగా "బదులుగా కొంత మొత్తం".

నిర్వచనం

కాంట్రాక్టు చట్టం సెక్షన్ **2(D) :** "ప్రామిసర్ కోరికపై, ప్రామిసీ కానీ మరి ఎవరు గాని, చేసిన పని లేదా మానివేసిన పని గానీ, చేసే పని లేదా మానివేసే పని గాని, చేస్తానని లేదా మానివేస్తాననేది ని ప్రామిసర్ యొక్క ప్రామిస్ కు ప్రతిఫలం".

ప్రతిఫలం యొక్క న్యాయత్మక నిబంధనలు

ప్రతిఫలం యొక్క న్యాయత్మక నిబంధనలు దిగువనీయబడినవి.

**1.** ప్రతిఫలం, ప్రతిపాదన కర్త కోరికపై ఉండవలెను: ప్రామిసరీ కోరికపై ఒక పనిని చేసినప్పుడు మాత్రమే ప్రతిఫలం పొందవచ్చును.ప్రామిసరీ యొక్క కోరికపై కాక, స్వచ్ఛందంగా ఒక పనిని చేసినప్పుడు ప్రతిఫలం పొందుటకు అవకాశం లేదు. అదే విధంగా మూడో వ్యక్తి కోరికపై కూడా ఒక వ్యక్తి పనిని చేసినప్పుడు ప్రతిఫలం పొందడానికి అవకాశం లేదు.

**2.** ప్రతిఫలం ప్రామిస్ లేదా మరి ఏ ఇతర వ్యక్తి నుండి గాని రావచ్చును: భారత న్యాయశాస్త్రం ప్రకారం ప్రతిఫలం ప్రామిసీ లేదా మూడవ వ్యక్తి వద్దనుండి రావచ్చును. అనగా కాంట్రాక్ట్ నూతన వ్యక్తి వద్ద నుండి కూడా ప్రతిఫలం రావచ్చును. ఉదాహరణ చిన్నయ్య vs రామయ్య అను కేసు.

**3.** సరైన ప్రతిఫలములు: ఈ దిగువ అంశాలకు సంబంధించిన కాంట్రాక్టులను అమలు పరచ వచ్చును.

a) దావా వేయుట నిలిపివేయుట: ఒక వ్యక్తికి వేరే వ్యక్తి పై దావా వేయుటకు అవకాశం ఉండి, వేరే వ్యక్తి దానిని నిలిపివేయాలని కోరుతూ, తన వాగ్దానమును పూర్తి చేయుటకు గాను చెల్లించు ప్రతిఫలం సరిఅయిన ప్రతిఫలం.

b) తగాదా సంబంధించిన సంప్రదింపులు : ఇద్దరు వ్యక్తులు తగాదా మొత్తమునకు సంబంధించిన సంప్రదింపుల ద్వారా ఒక ప్రతిఫలమును అంగీకరించినప్పుడు అది సరిఅయిన ప్రతిఫలం అవుతుంది.

c) రుణదాత చెల్లించు మొత్తం: రుణగ్రస్తుడు రుణదాత వద్దకు వచ్చి పూర్తి మొత్తమునకు గాను కొంత తగ్గించి తీసుకోమని అడిగినప్పుడు అందుకు అతడు అంగీకరిస్తే, రుణగ్రస్తుడు చెల్లించు ప్రతిఫలం సరైన ప్రతిఫలం.

**4.** ప్రతిఫలం భూత, భవిష్యత్, వర్తమాన కాలానికి సంబంధించి ఉండవచ్చును:

గడిచిన కాలంలో చేసిన సేవలకు వర్తమాన కాలంలో ప్రతిఫలం చెల్లించడానికి అంగీకరిస్తే అది క్రమమైన ప్రతిఫలం. వర్తమాన వాగ్దానమును పూర్తి చేయు సమయంలో చెల్లించిన ప్రతిఫలం, భవిష్యత్తులో చేయు సేవలకు ప్రస్తుతం ప్రతిఫలం చెల్లించుట క్రమమైన ప్రతిఫలం అవుతుంది.

**5.** ప్రతిఫలం తగినంత మొత్తంలో ఉండవలసిన అవసరం లేదు :ప్రతిఫలం అనగా పొందిన వస్తు, సేవలకు బదులుగా చెల్లించే మొత్తం. అయితే పొందిన విలువ, చెల్లించిన విలువ సమానంగా ఉండవలసిన అవసరం లేదు. న్యాయశాస్త్రం ప్రకారం ప్రతిఫలం తప్పకుండా ఉండవలెను. కాని సమానంగా ఉండవలసిన అవసరం లేదు .

**6.** ప్రతిఫలం వాస్తవికంగా ఉండవలెను: ప్రతిఫలం సమానంగా లేనప్పటికీ వాస్తవికంగా ఉండవలెను. ఈ దిగువ నిలబడిన ప్రతిఫలములు వాస్తవిక ప్రతిఫలములు కావు.

- **a)** భౌతిక అసంభవం: కాంట్రాక్ట్ భౌతికంగా పూర్తి చేయుట అసంభవమైనప్పుడు దానికి సంబంధించిన ప్రతి ఫలం వాస్తవిక ప్రతిఫలం కాదు.
- **b)** న్యాయత్మకమైన అసంభవం:కాంట్రాక్ట్ న్యాయాత్మకంగా పూర్తి చేయుట అసంభవమైనప్పుడు దానికి సంబంధించిన ప్రతి ఫలం వాస్తవిక ప్రతిఫలం కాదు.
- **c)** ఖచ్చితంగా లేని ప్రతిఫలం: ప్రతిఫలం కచ్చితంగా లేనప్పుడు అది వాస్తవికమైన ప్రతిఫలం కాదు.
- **d)** భ్రమతో కూడిన ప్రతిఫలం: ఇది సరి అయిన ప్రతిఫలం కాదు.

**7.** ముందుగానే నిర్వర్తించవలసిన బాధ్యతలను ఇప్పుడు నిర్వర్తించిన ఎడల ప్రతిఫలం కాదు: ప్రామిసరీ చేయవలసిన పనికి గాను అదనంగా చెల్లించు ప్రతిఫలం సక్రమమైన ప్రతిఫలం కాదు.

**********************

## కాంట్రాక్టుకు నూతన వ్యక్తి (అపరిచితుడు)

సాధారణంగా కాంట్రాక్టులకు సంబంధించిన పార్టీలు మాత్రమే ఒకరిపై ఒకరు దావా వేయవచ్చు. దీనిని ప్రివిటీ ఆఫ్ కాంట్రాక్ట్ సిద్ధాంతం అంటారు.

ఈ సిద్ధాంతం వలన రెండు అసౌకర్యం లు కలవు:
1. ఒక కాంట్రాక్ట్ లో ఒక పార్టీకి ప్రయోజనం చేకూర్చినప్పటి కీ, ఆ పార్టీ కాంట్రాక్ట్ కు సంబంధించిన వ్యక్తి కానప్పుడు అతడు దావా వేయుటకు అవకాశం లేదు.
2. కాంట్రాక్ట్ కు పార్టీలు కానీ వ్యక్తులకు కాంట్రాక్టు ఎటువంటి హక్కులను లేదా బాధ్యతలు బదిలీ చేయవు.

మినహాయింపులు: ఈ నిబంధనలకు సంబంధించిన మినహాయింపులు దిగువ నీయ బడినవి.
**1.** ట్రస్ట్ వ్యవహారములు: ఒక వ్యక్తి పేరు మీద స్థిరాస్థి కి సంబంధించిన ట్రస్టుకు ఏర్పాటు చేసినప్పుడు ఆ వ్యక్తి కాంట్రాక్ట్ కు నూతన వ్యక్తి అయినప్పటికీ కాంట్రాక్టును అమలు పరచ వచ్చును.
**2.** కుటుంబ సర్దుబాట్లు: వివాహ లేదా పేర్పాటు లేదా ఇతర అంశములకు సంబంధించిన ఏర్పాటు చేయబడిన కుటుంబ ఒప్పందాలను నూతన వ్యక్తి కూడా అమలు పరచ వచ్చును. ఉదా:
**a)** సుప్పు అమ్మల్ vs సుబ్రహ్మణ్యం అను కేసు.

**3.** ఎస్టోపెల్ సిద్ధాంతం**:** ప్రామిసరీ తన ప్రవర్తన వలన తాను మూడవ  వ్యక్తికి ఏజెంటు అని అని ప్రామిసికి తెలియజేసినప్పుడు ఈ నిబంధన వర్తించదు.
**4.** కాంట్రాక్టు బదిలీ అయినప్పుడు**:** ఒక వ్యక్తి నుండి వేరొక వ్యక్తికి కాంట్రాక్టు బదిలీ అయినప్పుడు వ్యక్తిగత నేర్పరితనము అవసరము లేనప్పుడు, ఏ వ్యక్తి కైతే కాంట్రాక్టు బదిలీ అయినదో, ఆ వ్యక్తి కాంట్రాక్టును అమలు పరచవచ్చు.
**5.** ఏజెంటు ద్వారా  కాంట్రాక్ట్ ఏర్పాటు అయినప్పుడు**:** ఏజెంటు ఏర్పాటుచేసిన కాంట్రాక్టును ప్రిన్సిపాల్ అమలు పరచవచ్చును. ఇందుకుగాను రెండు నిబంధనలను పూర్తి చేయవలసి ఉండును. అవి:
**a)** ఏజెంటు కాంట్రాక్టును ప్రిన్సిపాల్ పేరుమీద ఏర్పాటుచేసి ఉండవలెను. మరియు
**b)** ఏజెంటు తన అధికారమునకు లోబడి కాంట్రాక్టు చేసి ఉండవలెను.
**6.** స్థిరాస్తి కి సంబంధించిన కాంట్రాక్టులు**:**
ఒక కాంట్రాక్టు ప్రకారం ఒక వ్యక్తికి లాభం సంక్రమిస్తూ కాంట్రాక్టు బాధ్యతకు ఏదైనా స్థిరాస్తి హామీగా ఉన్నటువంటి వ్యక్తి కాంట్రాక్ట్ పార్టీ కాకపోయినా ఆ కాంట్రాక్టును అమలు పరచ వచ్చును. కేసు: క్వాజా మహమ్మద్ ఖాన్ vs  హుస్సేనీ బేగం.

*******************************************

## ప్రతిఫలం లేని కాంట్రాక్టులు చెల్లవు(సెక్షన్ 25)

మినహాయింపులు**:**
కాంట్రాక్టును అమలుపరచు టకు అవకాశంలేదు దిగంబర కాంట్రాక్టు అంటారు మినహాయింపులు
**1.** సహజ ప్రేమ **(**సెక్షన్ **25 (1)):**  లిఖిత పూర్వకము గారిజిస్టర్ చేయించినప్పుడు .దగ్గరి బంధువుల నుండి సహజ ప్రేమ లేనప్పుడు ఆ కాంట్రాక్ట్ ను అమలుపరచటం అవకాశం లేదు.
**2.** స్వచ్ఛంద సేవలకు ప్రతిఫలం **[**సెక్షన్ **25 (2)]:** గతంలో చేసిన సేవలకు ప్రతిఫలం చెల్లించుటకు అంగీకరించినప్పుడు ఆ ప్రతిఫలంను పొందవచ్చును.
**3.** కాలదోషం పట్టిన అప్పును చెల్లించుట **[**సెక్షన్ **25 (3)]:** కాల దోషం పట్టిన అప్పును పూర్తిగా లేదా పాక్షికముగా తిరిగి చెల్లించుటకు రుణగ్రస్తుడు లిఖితపూర్వకంగా వ్రాసి, సంతకం చేసి రుణదాత కు ఇస్తే, ఆ మొత్తంను రుణదాత వసూలు చేసుకోవచ్చును.
**4.** ఏజెన్సీ కాంట్రాక్టు **[**సెక్షన్ **185]:** ఏజెన్సీ కాంట్రాక్టు ఏర్పాటుకు కాను ప్రతిఫలం అవసరం లేదు.
**5.** పూర్తి అయిన కానుకలు **[**సెక్షన్ **25 (1)**కు అర్థం**]:**
పూర్తి అయిన కానుకలకు సంబంధించిన కాంట్రాక్టులలో ప్రతిఫలం అవసరం లేదు.
************************************************